ఇసుక డంపులు సీజ్



నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని హస్గుల్ గ్రామ సమీపాన, గ్రామ శివారులో కొందరు అక్రమ ఇసుక రవాణా దారులు అనుమతులు లేకుండా మంజీర పరివాహక ప్రాంతం నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుక డంపులు వేసి రాత్రి సమయాల్లో లారీల ద్వారా రవాణా చేయడానికి సిద్ధం అయ్యారు. కాగా గ్రామస్తుల సమాచారం మేరకు ఇసుక డంపులను గుర్తించి ఎస్సై శ్రీధర్ రెడ్డి, తహసిల్దార్ భరత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా ఇసుక డంపులకు పంచనామా నిర్వహించి బుధవారం సీజ్ చేశారు. సిజ్ చేసిన ఇసుక డంపులు 50 వరకు ఉంటాయని అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా మంజీరా పరివాహక ప్రాంతం నుండి ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

కరెంట్ షాక్‌తో రైతు మృతి


మృతిచెందిన రైతు లకావత్ ఫకీర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కరెంట్‌షాక్‌తో రైతు మృతిచెందిన ఘటన ఇందల్‌వాయి మండలంలోని మేగ్య నాయక్ తండాలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సిలివేరి మహేశ్ వివరాల ప్రకారం.. తండాకు చెందిన లకావత్ ఫకీర్ (52) వర్షాలు కురుస్తున్న సందర్భంగా నాట్లు వేయడానికి సిద్ధంగా ఉందో లేదో చూడడానికి తన సొంత పొలానికి వెళ్లాడు. అక్కడికి వెళ్లి స్టాటర్ డబ్బాను ముట్టుకోవడంతో కరెంట్‌షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఒక కూతురు, కుమారుడు ఉన్నాడు. కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ తెలిపారు.

చినుకు పడితే.. బడి బంద్

- పెచ్చులూడుతున్న స్కూల్ స్లాబ్

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని చద్మల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం వర్షాలకు ఎప్పుడు కూలిపోతుందోనన్ని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. చిరువర్షాలకే పాఠశాల స్లాబ్ నుండి నీరుకారడం స్లాబ్ మొత్తం చెడిపోవడంతో వర్షాలు కురిసే పాఠశాల బంద్ చేయవలసిన పరిస్థితి నెలకొంది. అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి చద్మల్ గ్రామానికి నూతన పాఠశాల భవనం నిర్మాణం చేపట్టాలని చద్మల్ గ్రామస్తులు ముక్త కంఠంతో కోరుతున్నారు.


ఊడుతున్న పై పెచ్చులు..

చేనేత వస్త్ర శిక్షణను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-దోమకొండ

చేనేత వస్త్ర తయారీ శిక్షణను మహిళలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గడి కోట ట్రస్ట్ చైర్మన్ కామినేని అనిల్, రాష్ట్ర చేనేత సొసైటీ డైరెక్టర్ పూగలంతి అన్నారు. దోమకొండ మండల కేంద్రం లోని ఆనంద్ భవన్ లో గడి కోట ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర తయారీ శిక్షణ పై బుధవారం సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్ర పరిశ్రమ ను కాపాడడానికి, భావితరాలకు అందించడానికి కృషి చేస్తుందని, ఆజాద్ అమృత్ మహోత్సవంలో భాగంగా చేనేత వస్త్ర తయారీ శిక్షణ తరగతులను ప్రారంభం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో చేనేత వృత్తిని కాపాడడం కోసం 45 రోజుల పాటు, మహిళలు, ప్రజలకు శిక్షణ అందించి ఉపాధి అవకాశం కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తుందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత ప్రోగ్రామ్ డిజైనర్ పవన్, కామారెడ్డి ఏడి సంతోష్ కుమార్, గడి కోట ట్రస్ట్ మేనేజర్ బాబ్జి, మహిళా లు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఫైల్స్ అన్నీ పెండింగ్

- పది రోజులుగా ఎన్నికల పనిలో బిజీబిజీ
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- సంతకాల కోసం వందల ఫైల్స్ వెయిటింగ్
- కార్యాలయం చుట్టూ ప్రజల ప్రదక్షణలు

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో వందలాది ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయి. పది-పదిహేను రోజులుగా ఉన్నతాధికారులు ఎన్నికల పనుల్లో నిమగ్నమవడంతో దస్త్రాలకు మోక్షం లభించడం లేదు. మున్సిపాలిటీకి సంబంధించిన అత్యవసర, కీలక దస్త్రాలను కూడా అధికారులు పక్కన పెడుతున్నారు. ఇక సాధారణ ప్రజలకు సంబంధించిన ఫైల్స్‌నీ పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. దీంతో దరఖాస్తుదారులు ప్రతిరోజూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కొత్త కమిషనర్ వచ్చిన తరువాత అయినా తమ దస్త్రాలకు మోక్షం లభిస్తుందని ఆశ పడగా.. కొత్త కమిషనర్ కూడా వచ్చిరాగానే ఎన్నికల పనిలో బిజీబిజీగా గడపడం గమనార్హం. ప్రజలు మాత్రం సంబంధిత విభాగాల్లోని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిజామాబాద్ నగరంలో కొత్త ఇండ్ల నిర్మాణానికి అనుమతులు, అనుమతుల ఫీజులో తప్పిదాలు, మ్యూటేషన్, కొత్త ఇంటి నెంబర్ల కేటాయింపు ఇలా ఒకటేమిటి కార్యాలయానికి సంబంధించిన దస్త్రాలన్నీ ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయి. గతంలో పాత కమిషనర్ చిత్రామిశ్రా విధుల్లో ఉన్ననాటి నుంచి ఈ ఫైల్స్‌కు మోక్షం లభించడం లేదు. చిత్రామిశ్రా బదిలీ అయ్యే వారం రోజుల ముందు నుంచి ఆమె ఎన్నికల పనిలో బిజీగా గడిపారు. ముఖ్యంగా నిజామాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన తొలగించిన ఓట్లు, జాబితా, కొత్త పోలింగ్ కేంద్రాలు, పాత కేంద్రాల తొలగింపు ఇలా పలు పనుల్లో బిజీగా గడిపారు. ఇదే సమయంలో కేంద్ర ఎన్నికల కార్యాలయం నుంచి ప్రతినిధులు జిల్లా పర్యటన నేపథ్యంలో వారం రోజులూ ఎన్నికల పనిలో ఉన్నారు. ఈ సమయంలో మున్సిపాలిటీ కార్యాలయానికి సంబంధించిన ఏ ఒక్క దస్త్రానికి ఆమోద ముద్ర పడలేదు. ఇక ఆ తరువాత కొంత సమయం లభించినప్పటికీ.. అప్పటికే చిత్రామిశ్రా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్రామిశ్రా స్థానంలో నూతన కమిషనర్‌గా మకరంద్‌ను నియమించింది. కొత్త కమిషనర్ వచ్చిన తరువాత అయినా ఫైల్స్ క్లియర్ అవుతాయని దరఖాస్తు దారులు భావించారు. దీంతో బుధవారం పలువురు మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. అయితే కొత్త కమిషనర్ నూతన కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సమావేశంలో ఉన్నారని సిబ్బంది సమాధానం ఇవ్వగా.. అవాక్కవడం దరఖాస్తుదారుల వంతయ్యింది. పలు దినాలుగా పెండింగ్‌లో ఉన్న దస్త్రాలు త్వరగా క్లియర్ చేయాలని కోరుతున్నారు.


నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయం

విభాగాల అధికారులతో వాగ్వాదం..

మున్సిపాలిటీలో రోజుల తరబడి దరఖాస్తులు పెండింగ్ ఉండటంతో సంబంధిత విభాగాల అధికారులతో ప్రజలు వాగ్వాదానికి దిగుతున్నారు. రోజూ కార్యాలయానికి రావడం, పని కాకపోవడంతో ఆగ్రహానికి లోనవుతున్నారు. ఇలా ఎన్ని రోజులు కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేయాలని ప్రశ్నిస్తున్నారు. కొంతమంది దరఖాస్తుదారులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఇలా చెబుతున్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

21న చలో కలెక్టరేట్

- జీపీ కార్మికులు విజయవంతం చేయాలి

: కార్మిక సంఘాల పిలుపు



మాట్లాడుతున్న నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

జీపి ఉద్యోగ, కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని జూలై 6 నుండి సమ్మె కొనసాగుతుందని రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు 21న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో జిల్లా జేఏసీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ దాసు, , ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్మికుల బాధని అర్థం చేసుకోకుండా, ఎవరో రాజకీయ నాయకులు రచ్చగొడితే సమ్మె చేస్తున్నట్లు వ్యాఖ్యానించడం సబబు కాదని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. కార్మికులందరికీ సంవత్సరానికి మూడు జతల బట్టలు, చెప్పులు, సబ్బులు,నూనెలు

సరిపోయే పరికరాలను ఇవ్వాలని, రాష్ట్ర జేఏసీ పెట్టిన 17 డిమాండ్లను పరిష్కరించాలని వారు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి జెపి గంగాధర్, సీఐటీయూ జంగం గంగాధర్, ఐఎఫ్టీయూ నాయకులు గణేష్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కూడా కూలి రూ.700 ఇవ్వొచ్చుగా..?

- జిల్లా గ్రామ పంచాయతీ కార్మికుల సంఘాల చైర్మన్ వెంకట్ గౌడ్ డిమాండ్


వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె 14 రోజులకు చేరిందని కానీ ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకోకుండా పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి సమ్మె విరమించాలని కోరడం సబబు కాదని గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ వెంకట్ గౌడ్ అన్నారు. రోజు కూలీ 700 రూపాయలు వెచ్చిస్తూ కొందరు పనులు చేయించుకునే ప్రయత్నం చేస్తున్నారని అవే డబ్బులు 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు తహశీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ చేపట్టారు. వెంకట్ గౌడ్ మాట్లాడుతూ జెఏసిని చర్చలకు పిలిచి న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే సీఎం కేసీఆర్ స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతిరాం నాయక్, కారోబార్ యూనియన్ నాయకులు ప్రభాకర్, వివిధ మండల నాయకులు, బాలయ్య, అజీమ్, నర్సింలు, బాలమణి, అంజమ్మ, రాజు, సాయిలు, కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూం ఏర్పాటు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు కలెక్ట్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462 – 220183కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కంట్రోల్ రూమ్ నిరంతరం 24/7 పని చేస్తుందని, సమాచారం అందించిన వెంటనే వర్షాల తాకిడికి లోనైన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేలా ఆయా శాఖల అధికారులను, సిబ్బందిని ఇప్పటికే అప్రమత్తం చేస్తామని కలెక్టర్ తెలిపారు.

ప్రాజెక్టులకు జలకళ

- ఎస్సారెస్పీకి పెరిగిన ఇన్‌ఫ్లో
- ఎగువ ప్రాంతాల నుంచి కౌలాస్‌నాళాకు స్వల్ప వరద
- జలకళ సంతరించుకున్న పోచారం ప్రాజెక్టు

నవతెలంగాణ-విలేకరులబృందం

ఉమ్మజిల్లా వ్యాప్తంగా మూడరోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. మొన్నటి వరకు ఎండిపోయి నట్టుగా కనిపించిన ప్రాజెక్టులు.. తాజాగా వరద వచ్చి చేరుతుండటంతో జలకళ సంతరించుకుంటున్నాయి.

ఉత్తర తెలంగాణ వరప్రదాయిని ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో పెరుగుతోంది. బుధవారం ఉదయం 8 గంటలకు 19 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుం డగా.. రాత్రి 8 గంటల సమయానికి 33 వేలకు పెరిగింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగుల (90.30 టీఎంసీలు) కాగా, రాత్రి 8 గంటల సమయానికి 1072.2 అడుగుల (33.550 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు.

జుక్కల్ : మండలంలోని కౌలాస్ నాళా ప్రాజెక్టులోకి స్వల్పంగా వరదనీరు వచ్చి చేరినట్టు ఏఈ రవిశంకర్ తెలిపారు. ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలలో వర్షాలు పడితే తప్పా కొత్త నీరు వచ్చే అవకాశం లేకుండా ఉండగా.. గత నాలుగు రోజులుగా మండలంలో వర్షాలు పడటంతో కొత్త నీరు వచ్చి చేరుతోందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం నాలుగు వందల యాభై ఎనిమిది మీటర్లు (కేపాసిటి 1.237 టీఎంసి) ఉందని ప్రస్తుతం 323 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్టు తెలిపారు.

పోచారం ప్రాజెక్టు జలకళ

లింగంపేట్ : సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా పోచారం ప్రాజెక్టులకు కొత్తనీరు చేరుతుంది. మంగళవారం నుంచి లింగంపేట పెద్ద వాగు వరద నీటితో కలకళలాడుతుంది. దీంతో పోచారం ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుంది. అంతేకాకుండా రాజంపేట మండలంలోని అరగొండ గుండారం కొండాపూర్ భారీ వర్షాలు కురవడంతో పోచారం ప్రాజెక్టులోకి బూరుపల్లి వాగు ద్వారా కొత్త నీరు చేరుతుంది. పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 1464 అడుగులు కాగా ప్రస్తుతం 1449. 58 అడుగుల నీటిమట్టం ఉన్నట్లు నీటిపారుదల శాఖ డి ఈ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దవాగు

లింగంపేట్ సమీపంలోని పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. మొన్నటి వరకు బోసిపోయి ఉన్న పెద్దవాగు ప్రస్తుతం జలకళతో పరవళ్లు తొక్కుతుంది. మూడు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో పెద్దవాగులో మంగళవారం సాయంత్రం నీటి ప్రవాహం మొదలైంది.


పోచారం ప్రాజెక్టుకు చేరుతున్న వరద నీరు


పెరుగుతున్న ఎస్సారెస్పీ నీటిమట్టం


కౌలాస్‌నాళా ప్రాజెక్టులోకి చేరుతున్న వరద

తెగిన మినీ వంతెన

- మాదవనగర్ బ్రిడ్జి పనుల వద్ద నిలిచిన వాహనాల రాకపోకలు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్/డిచ్‌పల్లి

నగర శివారులోని మాదవనగర్ రైల్వేగేటు-సాయిబాబా మందిరానికి మధ్యలో ఉన్న మినీ వంతెన నీటి ప్రవాహానికి పూర్తిగా తెగిపోయింది. దీంతో నిజామాబాద్ నుంచి మాధవనగర్ గేటు నుంచి హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు, పట్టణాలకు రాకపోకలు సాగించే వీలు లేకుండా పోయింది. గత కొన్ని నెలల నుంచి రైల్వే గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టగా.. లారీలు, బస్సులు, ఇతర భారీ వాహనాలను బైపాస్ గుండా మళ్లించారు. బైక్‌లు, కార్లు, ఆటోల రాకపోకలు కొనసాగేందుకు వీలుగా పైప్‌లైన్ వేసి పైన మట్టి వేసి రాకపోకలను పునరుద్ధరించారు. అనునిత్యం సాయిబాబా మందిరం ఎదుట నుంచి వందలాది మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తుంటారు. వంతెన తెగిపోవడంతో రాకపోకల బంద్ అయ్యాయి.

రాత్రి ఒక వ్యాన్ బురదలో కూరుకుపోయింది. ఆదే సమయంలో భారీ వర్షం కురియడంతో వంతెన పూర్తిగా కొట్టుకు పోయిందని స్థానికులు తెలిపారు. నిజామాబాద్ పట్టణానికి రాకపోకలు సాగించాలంటే మాధవనగర్ గేటు వద్ద ఉన్న బైపాస్ నుండి కిలోమీటర్ల మేర తిరిగి వెళ్ళవల్సిన దుస్థితి నెలకొందని పలువురు పేర్కొన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని వాహనదారులు అబ్బందులు తప్పడం లేదు. మినీ వంతెనను ఆర్అండ్‌బీ ఎస్ రాజేశ్వర్‌రెడ్డి, ఈఈ సరేశ్, డీఈ ప్రవీణ్‌లు పరిశీలించారు. పైప్‌లైన్ వేసి రాకపోకలు యధావిధగా కొనసాగే విధంగా చర్యలు చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు.


కూలిపోయిన వంతెన.. ఇరుక్కున్న లారీ


కాలువలో నుంచే వస్తున్న పలువురు వాహనదారులు


కొట్టుకుపోయిన మట్టి

ప్రయివేటు సిబ్బందితో పనులు

- అడ్డుకున్న పారిశుధ్య కార్మికులు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్ర గ్రామపంచాయతీ మార్కెట్లో (సంత) నిండిన చెత్త చేదారం ప్రయివేటు కార్మికులతో పంచాయతీ సెక్రెటరీ యాదగిరి తొలగింపే చర్యలు చేపట్టగా బుధవారం జీపీ కార్మికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ సమ్మె పట్ల ఎలాంటి అంతరాయము కలగకుండా కేవలం ప్రజల ఆరోగ్య దృష్ట్యా తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టినట్టు తెలపడంతో వారు శాంతించారు.

సమ్మె కార్మికులకు ఆహార పొట్లాలు అందజేత

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో 13 రోజులుగా తమ డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తున్న కార్మికులకు తై బజార్ కాంట్రాక్టర్ కృష్ణ ఆహార పొట్లాలను అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు కొండ సుభాష్ , పత్తి బాలమణి , నర్సమ్మ , భక్తి సుశీల , ఎస్ సాయిలు , ఆరేటి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రయివేటు సిబ్బందిని అడ్డుకుంటున్న పంచాయతీ కార్మికులు

అక్కాచెల్లెలు దారుణ హత్య

- ఇద్దరు వృద్ధులను హత్యచేసి ఇంటికి నిప్పు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ పట్టణంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని జిరాయిత్ నగర్‌లో ఇద్దరు అక్కా చెల్లెలను దారుణంగా హత్య చేసిన ఘటన బుధవారం తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. మగ్గిడి రాజవ్వ (72), మగ్గిడి గంగవ్వ (64) అక్కా చెల్లెల్లు. 20 సంవత్సరాల నుండి ఇద్దరు అక్క చెల్లెలు ఒంటరిగా నివసిస్తున్నారు. ఆదివారం వీరు పట్టణంలోని మామిడిపల్లి మల్లన్న గుట్ట వద్ద జరిగిన పండుగకు వెళ్లారు. మంగళవారం సాయంత్రం గంగవ్వ కుమారుడు మహిపాల్ కంటి పరీక్షలు చేయించి వారిని ఇంటి వద్ద వదిలి వెళ్లాడు. వృద్ధ మహిళల వద్ద సుమారుగా 15 నుండి 20 తులాల బంగారు ఉన్నట్టు తెలిసింది. ఇద్దరు మహిళలను గుర్తు తెలియని దుండుగుల హత్య చేసి ఇంటికి నిప్పటించారు. స్థానికులు పోలీసులకు, అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి జిల్లా ఇంచార్జ్ సిపి ప్రవీణ్ కుమార్ పరిశీలించి హత్య జరిగిన వివరాలను తెలుసుకున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. క్లూస్ టీం, డాగ్ స్కాడ్ బృందం హత్య జరిగిన ఇంటిని పరిశీలించినారు. ఘటనా స్థలానికి పట్టణ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రభాకర్ రావు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు, పోలీసులు పరిశీలించినారు.


మృతిచెందని వృద్ధురాలు

తాళం వేసిన ఇండ్లే లక్ష్యం

- వరుస చోరీలతో హడలెత్తిస్తున్న దుండగులు
- తాజాగా నల్లవెల్లిలో రెండు ఇళ్లల్లో దొంగతనం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో మంగళవారం రాత్రి తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకున్న గుర్తు తెలియని వ్యక్తులు రెండు ఇళ్లలో చోరికి పాల్పడినట్లు ఎస్సై సిలివేరి మహేష్ తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మోతె శ్రీ నివాస్ రెడ్డి,మెండె సాయిలుకు చెందిన ఇళ్ల తాళాలు పగలగొట్టి శ్రీనివాస్ ఇంటి నుండి 20 వేల రూపాయల నగదు, పది తులాల వెండి నగలు, మెండె సాయిలు ఇంటి నుండి నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు వారు తెలి పారు. దొంగలు పడ్డ సమయంలో బాదితులు ఇంట్లో లేరని తాళం వేసి తమకే చెందిన వేరే ఇళ్లల్లో నిద్రిస్తున్నారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి సీసీ టీవీ పుటేజిల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. క్లుజ్ టీం ను రప్పించి వేలిముద్రలను సేకరించారు. గ్రామానికి వచ్చే రహదారుల ఉన్న సీసీటీవీ పుటేజ్ ను నిశితంగా పరిశీలిస్తున్నారు.


సీసీ కెమెరాలో దుండగులు

తాళం కనబడితే అంతే సంగతులు..

గత కొన్ని రోజులుగా డిచ్‌పల్లి, ఇందల్వాయి పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఆయా గ్రామాలలో తాళం వేసి ఉన్న నివాస గృహాలే లక్ష్యంగా గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి అందిన కాడికి దోచుకొని వెళ్తున్నారు. గత కొంతకాలంగా రెండు మండలాల్లో లక్షలాది రూపాయల దొంగతనం జరుగుతున్నా ఇప్పటి వరకు దొంగలను పోలిసులు పట్టుకోకపోవడంపై బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి


దేవి సావిత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలం లోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన దేవి సావిత్రి (57) బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కమ్మర్ పల్లి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.... సావిత్రి తన చిన్న కుమారుడు అరుణ్ తో కలిసి బైక్ పై వారి తోటకు వెళ్లి మధ్యాహ్న సమయంలో ఇంటికి తిరిగి వస్తుంది. ఆ సమయంలో హసా కొత్తూర్ గ్రామంలోని బస్టాండ్ సమీపంలో దాము హెూటల్ దగ్గర ఉన్న స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పి బైక్‌పై నుండి రోడ్డుపై పడిపోయింది. రోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయం అయ్యింది. వెంటనే ఆమెను ఆర్మూర్ హాస్పిటల్‌కు తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలి పెద్ద కుమారుడు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పారిశుధ్య పనుల్లో సర్పంచ్

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

మండలంలో సులేమాన్ నగర్ గ్రామంలో గత రెండు రోజులనుండి కురుస్తున్న వర్షానికి పలు వార్డుల్లో నీరు నిలువడంతో ప్రజలు ఇబ్బందులు పడకుండాసర్పంచ్ ఖాదర్ పంచాయతీ కార్మికులతో కలసి పారిశుధ్య పనులు చేయించారు. మురుగు నీరు పోయేలా ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు. ప్రజలు అప్రమత్తం గా ఉండాలని పలు సూచనలు ఇచ్చారు.



ఆలోచించేది ఆచరిస్తాము

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్

2

గురువారం 20 జులై 2023

ప్రశాంతంగా పరీక్షలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో బుధవారం ఉదయం జరిగిన ఐఎంబిఎ /ఎపిఈ/సిసిహెచ్(5-వైఐపిజిపి)/ ఎల్ ఎల్ బి-6వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలో 49మంది విద్యార్థులకు గాను 49మంది హాజరయ్యారని తెలంగాణ యూనివర్సిటీ పరీక్ష ల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని యంఈడి 1వ, 3వ సెమిస్టర్ రెగ్యులర్ , బ్యాక్లాగ్ థియరీ పరీక్షలు జులై 25 నుంచి ప్రారంభమవు తాయని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ ఒక ప్రకటన లో తెలిపారు.విద్యార్థులు ఈ విషయం గమనించాలని సూచించారు.పూర్తి వివరాలకు www.Telanganauniversity.ac.in వెబ్ సైట్ సంప్రదించాలని కోరారు.

ఓటర్ల జాబితా పక్కాగా రూపొందించేందుకు

రాజకీయ పక్షాలు సహకారం అందించాలి

- పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గాల వారీగా అన్ని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల తుది జాబితాను సిద్ధం చేసి ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉన్నందున, అన్ని పోలింగ్ స్టేషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎక్కడైనా మార్పులు, కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించినట్లయితే ఈ.ఆర్.ఓ లకు ప్రతిపాదనలు సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల పేర్లలో ఏవైనా మార్పులు చేయాల్సి ఉన్నా, అక్షర దోషాలను సవరించాల్సి ఉన్న వాటి గురించి అధికారుల దృష్టికి తేవాలన్నారు. కొత్తగా ఏర్పడిన మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల పేర్లలో మార్పులు చేయాల్సిన ఆవశ్యకత ఉన్నందున, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత ఈఆర్ఓలను ఆదేశించారు. పురాతన కాలం నాటి, శిథిలావస్థకు చేరిన భవనాలలో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలను వేరేచోటికి మార్చడం, 1400 పైచిలుకు ఓటర్లు కలిగిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉన్నందున ఈ అంశాలపై దృష్టి సారించాలన్నారు. నివాస ప్రాంతానికి ఎక్కువ దూరంలో ఉండే పోలింగ్ కేంద్రాలను సైతం గుర్తించి ప్రతిపాదనలు చేయవచ్చని కలెక్టర్ సూచించారు. కాగా, ఓటర్ల జాబితా పక్కాగా రూపొందేలా రాజకీయ పక్షాలు తమవంతు సహకారం అందించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకుని ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా చిన్నచిన్న పొరపాట్లు ఉంటే, అలాంటి వాటిని గుర్తించి సరి చేసుకున్నట్లైతే ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు అంశాలపై కలెక్టర్ వారికి అవగాహన కల్పిస్తూ, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నిజామాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ఆర్డీఓలు రవికుమార్, రాజేశ్వర్, వినోద్ కుమార్, నియోజకవర్గ కేంద్రాల తహసీల్దార్లు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్, పాల్గొన్న పలుపార్టీల నాయకులు

చెరువులకు జలకళ

పొంగుతున్న వాగులు, కుంటలు

నవతెలంగాణ-ఎడపల్లి



రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని చెరువులు వాగులు, కుంటలు పొంగిపొరుతున్నాయి. ఎగువ భాగం నుండి వర్షపు నీరు రావడంతో కొన్నిచోట్ల పంట పొలాలు సైతం నీట మునిగాయి. ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో చెరువులు, వాగులు జలకళ సంతరించుకున్నాయి. అలుగులు సైతం పొంగిపొర్లుతున్నాయి. పొలం పనులు ఉన్నప్పటికీ వర్షంవల్ల రైతులు, కూలీలు బయటకు రాలేకపోతున్నారు. మరోవైపు ఈ దురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పురాతన పెంకుటిల్ల పైన తాటి పత్రులను కప్పుకున్నారు. చెరువులు తెగిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయని మండల వాసులు అంటున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలను పర్యటిస్తూ చెరువులను పరిశీలిస్తున్నారు. (వీఆర్ఏ) గ్రామ సేవకులకు రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అధికారులతో, పాటు నీటిపారుదల శాఖ అధికారులు కోరుతున్నారు.

మండలంలో 73.4మి.మీ వర్షపాతం

నవతెలంగాణ-రెంజల్/ఎడపల్లి

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలలో నీరు సమృద్ధిగా రావడంతో పరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సోమవారం 49 మిల్లీమీటర్లు, మంగళవారం 73.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోది. సాధారణంగా ఎకరానికి 3500 రూపాయలు ఉండగా, గత రెండు రోజుల నుండి వర్షాలు పడడంతో కూలీల రేట్లు పెంచారు. ప్రస్తుతం 500 రూపాయల వరకు డిమాండ్ పెరిగింది. కూలీల రేట్లు పెరిగినప్పటికీ నాట్లు వేసుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. కూలీరేటు వెయ్యిరూపాయలు అదనంగా పెంచినప్పటికీ రైతులు చేసేది లేక తమ పనులను వాయిదా వేసుకోకుండా వారినట్లు ప్రారంభించారు.

ఎడపల్లిలో.. 55మి.మీ వర్షం నమోదు

ఎడపల్లి : మండలంలో రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు 55 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉడాలని అధికారులు సూచించారు. పురాతన ఇండ్లు, చెట్ల కింద ప్రజలు చిన్న పిల్లలు ఉండకూడదన్నారు.

రోడ్లపై నాట్లువేసి నిరసన

నవతెలంగాణ-రెంజల్



నాట్లువేస్తున్న మహిళా రైతులు

మండల కేంద్రమైన రెంజల్ బందెల రోడ్డు, మాచాపురం రోడ్డువద్ద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నీరు నిండడంతో మహిళా రైతుల నాట్లు వేసి నిరసన తెలిపారు. 21 రోజులుగా రోడ్ల మరమ్మత్తులను జరపాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆగ్రహించిన రైతులు రోడ్లపై నాట్లు వేశారు. పంట పొలాలకు వెళ్లే ఈ రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, అధికారులు కానీ, జా ప్రతినిధులు గాని పట్టించుకోకపోవడంలేదని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్ల మరమ్మత్తులు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

టమాట తగ్గేదేలే..

నవతెలంగాణ-ఎడపల్లి

కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సామాన్య పేద ప్రజలు కొనేటట్టులేము, తినేటట్టు లేము అని ఆందోళన గురవుతున్నారు. టమాట ధర కిలోకు వంద రూపాయలు కాగా చిక్కుడు, వంకాయ బెండకాయ, కాకరకాయ, దొండ, బీర, పచ్చి కాయలు, ఇతర కూరగాయలు కిలోకు 80పలుకుతున్నాయి. ఉల్లి ఎల్లిపాయలు పావుకిలోకి 50 రూపాయలు కాగా ఉల్లిగడ్డలు కిలో కు 60 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఆకు కూరలు గోంగూర పాలకూర ,మెంతం కూర. ధరలు చూస్తే సామాన్యుడు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారు. పప్పు దినుసులు కూడా అధికంగా పెరిగాయి. ఎడపల్లి మండల కేంద్రంలోని మంగళవారం జరిగిన వారాంతపు సంతలో ధరలు,ఇలా పలికాయి. తక్కువగా కొనుగోలు చేశారు. రాను రాను కాయగూరల ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని చిరు వ్యాపారులు స్పష్టం చేస్తున్నారు.



కాంట్రాక్ట్ టీచర్ల బతుకులు మారేదెన్నడు

టీయూ లో కోనసాగుతున్న ఆందోళన

నవతెలంగాణ డిచ్ పల్లి.

తమ జీవితాల్లో వెలుగుల్ని నింపాలని కాంట్రాక్ట్ అధ్యాపకులు సీఎం కే సీఆర్‌కు విన్నవించారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ముందు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వి దత్త హరి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించి మాకు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేస్తారని ఎదురు చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు శరత్, గోపిరాజ్, జలంధర్, దేవరాజ్ శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, రామేశ్వర్ రెడ్డి, రమ్య, రాజేశ్వరి, అపర్ణ, గంగ కిషోర్, నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, స్వామి రావు, మోహన్, కిరణ్ రాథోడ్, డాక్టర్ నాగేశ్వరావు, డాక్టర్ అపర్ణ, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ జోష్న, డాక్టర్ స్వామి రావు, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ సురేష్, డాక్టర్ రాజేశ్వర్, జలంధర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో

దండు మల్కాపూర్ వాసికి సీఎంఆర్ఎఫ్ అందజేత

నవతెలంగాణ-సంది పేట్



చెక్కు అందజేస్తున్న నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా చౌట్ ప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామానికి చెందిన పగిళ్ల మహేందర్ అనే వ్యక్తికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కును మచ్చర్ల సాగర్ అందజేశారు. మహేందర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఉప ఎన్నికల సమయంలో మచ్చర్ల సాగర్ ఇంచార్జిగా ఉన్న సమయంలో మహేందర్ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాడు. ఐతే మహేందర్ అనారోగ్యంతో బాధపడుతున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే మచ్చర్ల సాగర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లగానే మెరుగైన వైద్యం చేయించడంతోపాటు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 32వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో అందజేశారు.

జీపీ కార్మికుల సమస్యలపై తీర్మానం చేయండి

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/కోటగిరి/తాడ్వాయి

జిల్లా పరిషత్‌లో తీర్మానం చేసి పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చాలని మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్ బుధవారం అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని మండల సర్పంచులు ఎంపీటీసీలు సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా పుప్పాల శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు లేకుంటే గ్రామాల్లో పనులకు ఇబ్బందులు అవుతాయన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో తీర్మానం చేసి, మండల పరిషత్ లో తీర్మానం చేసి జిల్లా పరిషత్ లో తీర్మానం చేసి ఎమ్మెల్యేల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లిలో..

కోటగిరి :కోటగిరి ఉమ్మడి మండలంలోని పంచాయతీ కార్మికులు బుధవారం కోటగిరి మండల పరిషత్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు నాయకులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక అధ్యక్షులు యేశాల గంగాధర్ మండిపడ్డారు. వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని పేర్కొన్నారు



కోటగిరిలో..

తాడ్వాయి:తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను రెగ్యులరైజ్ చేయాలని,పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నామన్నారు.ఈ సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

దళితరత్న అవార్డు గ్రహీతలకు అభినందించిన స్పీకర్



అభినందిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కోటగిరి

మంత్రి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా దళిత రత్న అవార్డులు పొందిన కోటగిరి ఉమ్మడి మండలంలోని పలువురిని బుధవారం పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడలో వారి స్వగృ--హంలో అభినందించారు. లింగాపూర్ గ్రామసర్పంచ్ దేగం హనుమంతు, సుద్దులం గ్రామ సర్పంచ్ గోపు సాయిలు, లోకల్ ఛానల్ రిపోర్టర్ గైక్వాడ్ రాము, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఏ. నగేషం, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు దేగం సాయిలును అభినందించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి వరం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పేదలు నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని అర్హులైన వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువేరి దాస్ అన్నారు. ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన మర్రి లక్ష్మి కొడుకు మర్రిభూపతికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 30 వేల రూపాయల చెక్కును బుధవారం అందజేశారు.కార్యక్రమంలో ఎంపీటీసీ లావణ్య రవి, సహకార సొసైటీ డైరెక్టర్ కుంట రామిరెడ్డి, పిండి గంగాధర్, దగ్గి రాజన్న , రాములు, శ్రీను ,ఎల్లయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.



తీజ్‌లో పాల్గొన్న తండావాసులు, బంజారా నాయకులు

బట్టాపూర్ తండాలో తీజ్ వేడుకలు

నవతెలంగాణ-ఏర్గట్ల

బట్టాపూర్ తండాలో తీజ్ పండగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా 9 రోజులు నానబెట్టిన గోధుమ నారుతో తీజ్ బుట్టీలతో ఊరేగించారు. ఆటపాటలతో, నృత్యాలు చేస్తూ వేడుక కొనసాగింది. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సంఘం మండలాధ్యక్షుడు మూడ్ గంగారాం, తాండవాసులు పాల్గొన్నారు.

కేజీబీవీ సమస్యలు పట్టించుకోని అధికారులు :ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో ఉన్న కేజీబీవీ సమస్యలు అధికారులు పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు సిద్దల నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని కేజీబీవీ ప్రారంభమై 12,సంవత్సరాలైన వర్షాకాలంలో పక్కనే ఉన్న కుంట చెరువులాగా మారుతోందన్నారు. గతంలో అదే కుంటలోంచి కేజీబీవీ స్కూల్‌ల్లోకి వానపాములు మురికి నీళ్లు వచ్చాయన్నారు. స్కూల్ పక్కనే కళాశాల ఏర్పాటు చేసి సంవత్సరం గడుస్తున్నా కళాశాల మెట్ల దగ్గర వాటర్ ఆగా ఇబ్బందికరంగా ఉందని విద్యార్థులు చెప్పినా కలెక్టర్‌కు విన్నవించిన విద్యార్థి సంఘాల నాయకులు ఆర్మూర్ కమిషనర్‌కి చెప్పిన పట్టించుకోవడంలేదన్నారు. తక్షణమే కేజీబీవీ పాఠశాల, కళాశాలకు ప్రహరీ గోడలు ఏర్పాటు చేసి. డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలని, గుంతలని మొరంతో మూసివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళ కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు జోహార్ సింగ్, నాయకులు అరవింద్, అభి, శ్రీను మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కేజీబీవీవద్ద నిలిచిన నీటిని చూపుతున్న నాయకులు

మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సిరికొండ



మాట్లాడుతున్న నాయకులు సంజీవ్

ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గడ్కోల్ గ్రామం లో బుధవారం ఎమ్మార్పీఎస్ గ్రామ సదస్సు నిర్వహించారు. ఆగస్టు రెండవ వారం లో హైదరాబాద్‌లో జరిగే మాదిగ విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి ఈ సమావేశం నిర్వహించామని నిజామాబాద్ జిల్లా కో కన్వీనర్, నిజామాబాద్ ఎమ్మార్పీఎస్ రూరల్ ఇంచార్జ్ పిప్పర సంజీవ్ తెలిపారు. అధిక సంఖ్యలో మాదిగ సహోదరులు పాల్గొని విశ్వరూప మహాసభ విజయంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్ ఎస్ పి జిల్లా నాయకులు నక్క రాజేందర్ , ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మొట్టల దీపక్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్యాల సుమన్, ఎమ్మార్పీఎస్ సిరికొండ ప్రధాన కార్యదర్శి గొర్రె గణేష్, శంకర్ ,సుమన్, పోచయ్య ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు లక్షలు అందజేత

నవతెలంగాణ కోటగిరి

పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామానికి చెందిన తల్వార్ అశోక్ గతంలో విద్యుత్ షాక్‌తో మరణించడంతో భార్య సంగీత కు బుధవారం విద్యుత్ శాఖ అధికారులు 5 లక్షల చెక్కు అందజేశారు అందచేసిన వారిలో ఏడిఈ రవికుమార్, ఎంపీటీసీ ఉమా రాంబాబు, స్థానిక అధికారులు నాయకులు పాల్గొన్నారు

బీఎస్పీలో చేరిక

నవతెలంగాణ-మోపాల్

గతంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ నగర్ అధ్యక్షుడిగా, బోధన్ నియోజక వర్గం అబ్జర్వర్ గా పని చేసిన సీనియర్ నాయకుడు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మోపాల జితేందర్ రెడ్డి బుధవారం బీఎస్పీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీఎస్పీ పార్టీలో చేరారు. ప్రవీణ్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకొని బీఎస్పీలో చేరుతున్నట్టు తెలిపారు. నిజామాబాద్ అర్బన్‌లో.. జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

పోతంగల్‌లో విద్యార్థులు ర్యాలీ

నవతెలంగాణ-కోటగిరి

నులి పురుగుల నివారణపై బుధవారం మండల కేంద్రంలో విద్యార్థులు అవగాహన ర్యాలీ చేపట్టారు. రక్తహీనత , పోషకాహార లోపం నివారణకు ప్రతి విద్యార్థి మాత్రలు వేసుకోవాలని ఆరోగ్య అధికారి గోవర్ధన్ పేర్కొన్నారు, ఆరోగ్య సిబ్బంది సంగీత, శోభ ,సుజాత పాల్గొన్నారు

ఎస్ఐని సన్మానించిన పాత్రికేయులు

నవతెలంగాణ-రెంజల్



ఎస్ఐని సన్మానిస్తున్న పాత్రికేయులు

ఎస్ఐ పండ్ల సాయన్న అదిలాబాద్ జిల్లాకు బదిలీ కావడంతో మండల పాత్రికేయులు ఆయన కు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. కార్యక్ర మంలో గంగాధర్ నమస్తే తెలంగాణ, బి శ్రీనివాస్ సాక్షి, ఎస్.గంగాధర్ నవ తెలంగాణ, ఎం నాగరాజ్ ప్రజాపక్షం తదితరులు పాల్గొన్నారు.

రైతు స్థితిగతులపై చర్చకు సిద్ధమా?

కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మోర్తాడ్

రైతులను మభ్య పెట్టటానికి బీఆర్ఎస్ నాయకులు అతి ఉత్సాహం ప్రకటిస్తున్నారని, రైతు స్థితిగతులపై చర్చకు సిద్ధమా..? అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోమాట్లాడారు. నిజంగా రైతు ప్రభుత్వం అయితే జిల్లా మంత్రి ప్రశాంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రైతు సమస్యలపై చర్చకు రావాలని అన్నారు. 24 గంటల కరెంటు సరఫరా చేస్తూ ఉన్నట్లయితే సబ్ స్టేషన్లలో నమోదు చేసే రికార్డు బుక్కులను ఎందుకు దాచి పెడుతున్నారని ప్రశ్నించారు. సహకార బ్యాంకులద్వు ద్వారా రైతులకు ఎంత మొత్తంలో రుణాలు మంజూరు చేశారని, వండి రేట్లపై రిబేట్ రద్దుచేసి రైతులను ఎందుకు నమోదు చేశారని అన్నారు. రుణమాఫీ పథకం అమలు చేయకపోవడంతో రైతులు బ్యాంకులలో డీఫాల్టర్లుగా మారి ఇబ్బందులకు గురవుతున్న రైతు ప్రభుత్వం అంటూ చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు రాములు ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సుధీర్, కిసాన్, మైపాల్, అశోక్ ,గోపి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

ఆరే కటికె సంఘ భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణంలోని ఆరే కటికే సంఘ కమ్యూనిటీ హాల్ భవనానికి బుధవారం ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. పట్టణంలో పలు సంఘాల వారు కమ్యూనిటీ హాల్ ఇప్పటికే నిర్మాణం చేపట్టారని అవి తొందరలోనే పూర్తవుతాయని స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రతి సంఘానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఏ సంఘం వారైనా నిధులు లేవని భవనం కమిటీ హాల్ నిర్లక్ష్యం చేయరాదని ప్రతి సంఘానికి కేటాయించిన నిధులు పుష్కలంగా ఉన్నాయని భవనాలు తొందరగా పూర్తి చేసుకుంటే నిధులు వెంట వెంటనే వస్తాయని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జీవన్, అరె కటికే సంఘ సభ్యులు రాజేష్ ,తిరుపతి, నారాయణ ,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో రోడ్డు గుంతలమయంగా మారి అధ్వాన్నస్థితికి చేరడంతో మరమ్మతులు పనులు మంగళవారం చేపట్టారు. సిమెంటు కాంక్రీట్ ద్వారా పూడ్చివేత కార్యక్రమాలను మద్నూర్ గ్రామ సర్పంచ్ సురేష్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ గంగాధర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్ బీఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి రచ్చ కుశాల్ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే నిధులతో పనులు చేపడుతున్నట్టు సర్పంచ్ తెలిపారు. పాత బస్టాండు పోలీస్ స్టేషన్ నుంచి సోనాల చౌరస్తా వరకు మరమ్మతు పనులు చేపట్టినట్టు తెలిపారు. గుంతలు పూడ్చినందుకు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మద్నూర్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ బండి వార్ విజయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల జాబితాలో

తప్పొప్పులు సరిచూసుకోవాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఎన్నికల జాబితాలో తప్పులు లేకుండా చూడవలసిన భాద్యత రాజకీయ పార్టీల ప్రతినిధులపై ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2,3 తేదీలలో ఓటర్ల నమోదుకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే వారికీ తెలియజేయవచ్చని సూచించారు. అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్ళు నిండిన యువతి, యువకులు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారు చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారమందించాలని కోరారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజక వర్గాలలో అన్ని రకాల దరఖాస్తులు కలిపి 40 వేలు వచ్చాయని, వాటిని పరిశీలిస్తున్నామని అన్నారు. ఫారం-8 ద్వారా ఓటర్ల చిరునామాలో మార్పులు, చేర్పులు ఉంటే చేసుకోవచ్చని సూచించారు. ఎలక్ట్రానిక్ యంత్రాలపై ఎలాంటి అపోహలు ఉండవద్దని సూచించారు. 10 శాతం యంత్రాలను గ్రామ స్థాయిలో అవగాహన కోసం వినియోగిస్తామని అన్నారు. ఓటర్ల జాబితాలో బోగస్ ఓటర్లు లేకుండా చూడవలసిన భాద్యత మీపై ఉందని అన్నారు. బూతు స్థాయి అధికారులు గరుడ యాప్ లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొంది కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాత ఓటరు జాబితా నుంచి వారి పేర్లను తొలగించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.ఎల్.ఓ. లకు సహకరించాలని కోరారు. 2023 ఆగస్టు 21, న ఓటర్ల ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించబడుతుందని, అక్టోబర్ 4 న తుది ఓటర్ల జాబితా విడుదల అవుతుందని, ఆ జాబితా ప్రకారమే వచ్చే ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, నరేందర్, సురేష్, అనిల్ కుమార్, ఖాసీం అలీ, బాల్ రాజు, ఎన్నికల పర్యవేక్షకుడు సాయి భుజంగ రావు, అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదపు అంచులో..

- అంగన్‌వాడీ, పల్లెదవాఖాన కేంద్రం



పెచ్చులూడిన పైకప్పు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని లచ్చన్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం అలాగే పల్లె దవాఖాన కేంద్రం పురాతనమైన బిల్డింగ్‌లో కొనసాగుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బిల్డింగుల పైకప్పు ఉచ్చులు ఊడి పడుతున్నాయి. పురాతనమైన బిల్డింగులు కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రం చదువుల కెళ్ళే పిల్లల తల్లిదండ్రులు పురాతనమైన బిల్డింగ్ పట్ల ఏ క్షణంలో ఏమి జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. లచ్చన్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రానికి పల్లె దవాఖానాకు కొత్త బిల్డింగులు నిర్మిస్తే బాగుంటుందని గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

వర్షానికి కూలిన నివాసపు ఇల్లు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



కూలిన ఇల్లు

ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామానికి చెందిన పే శెట్టి రవీందర్ అనే వ్యక్తి ఇల్లు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిని బుధవారం కూలిపోయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా కూలిన ఇళ్లకు ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని అధికారులను, పాలకులను కోరారు.

తాడిపత్రిల పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్

వర్షాల కారణంగా ఇంటిపై కప్పడానికి కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి తాడిపత్రిలను మండలంలోని గుర్జకుంట గ్రామంలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా కుమారుడు, కోడలు రామకృష్ణారెడ్డి తేజస్విల పుట్టినరోజు సందర్భంగా గుర్జకుంట గ్రామంలో ఇండ్లు ఊరుస్తున్న నిరుపేద కుటుంబాలను గుర్తించి సుమారు 15 వేల రూపాయలతో తాడిపత్రిలను అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఎన్నారైసెల్ జిల్లా కన్వీనర్ సుధాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగారెడ్డి, గ్రామ అధ్యక్షులు రాజిరెడ్డి, జైపాల్ రెడ్డి, భరత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రభాకర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రం చేయండి

- పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తుల వినతి

నవతెలంగాణ- రామారెడ్డి

గ్రామంలోని డ్రైనేజీలను శుభ్రం చేసి, వ్యర్థాలను తొలగించాలని, సీసీ రోడ్లు లేనిచోట., డ్యామేజ్ అయిన వద్ద ప్రజల సౌకర్యార్థం చర్యలు తీసుకోవాలని బుధవారం మండలంలోని రెడ్డి పేట గ్రామానికి చెందిన యువకులు, పంచాయతీ కార్యదర్శి నరేష్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ యువకులు బండ సురేందర్ రెడ్డి, సురేష్. రాజయ్య తదితరులు ఉన్నారు.


బృహత్ పల్లెప్రకృతి వనానికి స్థల సేకరణ

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని ధర్మారం గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనం కోసం స్థలం సేకరించినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు బుధవారము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆహ్లాదం పంచే విధంగా, సరదాగా కాలక్షేపం చేసేందుకు పంచాయతీకి గాను బృహత్ పల్లె ప్రకృతి వనము ఏర్పాటు చేయుటకు 310 ఫారెస్ట్ కంపార్ట్మెంట్ లో పది ఎకరాల భూమిని సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శివ , టి ఏ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి ఎంపిడిఓగా రవీందర్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



బాధ్యతలు స్వీకరిస్తూ..

ఎల్లారెడ్డి మండల ఎంపీడీఓగా పి రవిందర్ ను నియమిస్తూ బుధవారం సి ఓ సాయగౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఎంపీడీఓ గా పి రవీందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇప్పటి వరకు ఎల్లారెడ్డి మండల పరిషత్ సూపరింటెండెంగా బాధ్యతలు నిర్వహిం చారు. ఆయనకు మండల పరిషత్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

టీజీఎల్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ (టిజిఎల్ఎ) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా కామారెడ్డి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా నాయకులు సన్మానించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలో పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు, పేకాట స్థావరంపై బుధవారం పోలీసులు దాడి చేసి, పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, రూ 1500 సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. పేకాట ఆడటం చట్టరీత్యా నేరమని, మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే వెంటనే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

అందుబాటులోకి బస్టాండ్

- మూడు గ్రామాల ప్రయాణికులకు సౌకర్యం



నిర్మాణం పూర్తయిన బస్టాండ్

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పడంపల్లి చౌరస్తా వద్ద నిర్మించిన ప్రయాణ ప్రాంగణం మూడు గ్రామాల ప్రయాణికులకు ఉపయోగలంలోకి వచ్చిందని పడంపల్లి సర్పంచ్ గణేష్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గణేష్ పటేల్ మాట్లాడుతూ గతంలో బస్టాండ్ లేక పోవడంతో ముఖ్యమైన కూడలి కావడం, పడంపల్లి, బిజ్జల్ వాడి, కత్తల్ వాడి, గ్రామాల వారు ఎండకు , వానకు, చలికి తట్టుకొని చెట్ల నిడల కింద నిలబడేవారని తెలిపారు. స్థానిక గ్రామాల సర్పంచులు యాదవ్, శాంతాబాయి, గణేష్ గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో రూర్బన్ పథకంలో కేంద్ర నిదులతో నాలుగు లక్షల ఎనభైవేలు మంజూరు చేశారని, ప్రస్తుతం పనులు పూర్తి కావడంతో బస్టాండ్ అందుబాటులోకి వచ్చినట్టు తెలిపారు. పనులకు వచ్చే రైతులకు, ప్రయాణికులకు నీడతో పాటు రక్షణ కలిగిందని ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సీసీ కెమెరాలకు మరమ్మతులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని బేగంపూర్, కాసులబాద్, వడ్లం గ్రామంలో బుదవారం ఎస్ఐ తన సిబ్బందితితో కలసి గ్రామాలలో ఉన్న 11 సిసికెమెరాలని మరమ్మతులు చేయించి ఏర్పాటు చేయించినట్టు పోలీసు సిబ్బంది తెలిపారు. అదే విధంగా గ్రామంలో ఉన్న సిసికెమెరాల దృశ్యాలను గ్రామస్తులతో కలిసి వీక్షించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని మీ గ్రామంలో అవాంచనీయ ఘటనలు జరగకుండా, ఏదైనా ఘటనలు జరిగినప్పుడు నిందితులను పట్టించడంలో కీలకంగా పని చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ కొనారెడ్డి, సిబ్బంది గోరి, గ్రామస్తులు సంజీవ్ పటేల్, సుదీర్, మల్లు గొండ, తదితరులు పాల్గొన్నారు.

సఫాయి పనిలో సర్పంచ్

నవతెలంగాణ-రామారెడ్డి



పనులు చేస్తున్న సర్పంచ్

గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి, ఇండ్ల మధ్యలో నీరు నిల్వ ఉండడంతో, సఫాయి కార్మికులు సమ్మెలో ఉండడంతో బుధవారం మండలంలోని పోసానిపేట సర్పంచ్ గి రెడ్డి మహేందర్ రెడ్డి గుణపంతో నీరును తానే స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... పొద్దస్తమానం కష్టపడి పని చేసే పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, గ్రామాల్లో పేరుకుపోతున్న పారిశుధ్యం, పలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

చేపల పెంపకానికి మహిళలు ముందుకు రావాలి

నవతెలంగాణ-రాజంపేట్

చేపల పెంపకానికి మహిళలు ముందుకు రావాలని డిపిఎం రమేష్ బాబు సూచించారు. మండలంలోని ఆర్గొండ గ్రామానికి చెందిన కవిత నిర్మించినటువంటి ఫిష్ పొండ్ ను బుధవారం గ్రామ సర్పంచ్ లక్ష్మి, డిపిఎం రమేష్ బాబు కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయానికి అనుసంధానంగా కోళ్ల పెంపకం ఉండే కానీ ఇప్పుడు చేపల పెంపకాన్ని అభివృద్ధిలోకి తీసుకురావడానికి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గ్రామ మండల మహిళా సమైఖ్య సభ్యులు ఈ ఫిష్ పాండ్ నిర్మాణానికి గాను గ్రామ సంఘం నిధులనుండి మూడు లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, సీసీలు సాయిలు, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

జనారోగ్యసమితిపై సమావేశం

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సమావేశం నిర్వహించారు. డాక్టర్ ఆస్మా అఫ్రిన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్పత్రి చుట్టు సి.సి.రోడ్డు ఏర్పాటు చేయలని, అంబులెన్స్ ఆస్పత్రి చుట్టు తిరిగే టట్లు ఉండాలని అంబులెన్స్‌కు పార్కింగ్ ఏర్పాటు చేయలని సూచించారు. సైనేజి బోర్డు లు ఏర్పాటు చేయలని, మందులు నిల్వ ఉంచడానికి ఏసి ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గైని అనుసూయ, ఎంపిటిసి బీరయ్య, వీడీసీ అధ్యక్షుడు కుమ్మరి రాజయ్య, ఎపిఎం రాజిరెడ్డి, గిర్దావర్, సాహితీ, ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ పద్మ, సి.ఎచ్.ఓ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తాడ్వాయి/రాజంపేట్



వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఈ నెల 25న జరిగే పాత పెన్షన్ సాదనకై సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని టిఎస్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి అన్నారు. తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి, ఎర్రపాడు ఉన్నత పాఠశాలలతో పాటు తాడ్వాయి మండల పరిషత్ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్‌లో సంకల్ప యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురాలన్నారు.కావున ఈ సంకల్ప యాత్రలో ప్రతిఒక్కరూ పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సాహిత్య కమిటీ సభ్యులు విజయవర్ధన్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, వెంకట్ రెడ్డి, సంగారెడ్డి, తాడ్వాయి మండలం అధ్యక్షులు గిరి, ప్రధాన కార్యదర్శి బాబా గౌడ్, రాజంపేట్ నగర్ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట్ : మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పటేల్ అనిల్,ప్రధాన కార్యదర్శి కమలాకర్, కొండాపూర్ ప్రధానోపాధ్యాయురాలు నళిని, అర్గొండ ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, భైరవనాథ్, విజయ, వర్ధన్,కృష్ణకర్, బాల్ సింగ్, సతీష్,పద్మ, సంధ్య,లావణ్య, భవాని, శోభ,మొదలగు సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎలాంటి అవినీతి జరగలేదు

- మహాజన సభలో తీర్మానం

నవతెలంగాణ-లింగంపేట్



మాట్లాడుతున్న చైర్మన్

లింగంపేట్ సొసైటీలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, ఖర్చులకు సంబంధించిన లెక్కలు అన్ని సక్రమంగా ఉన్నట్టు తీర్మానం చేశారు. బుధవారం లింగంపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మహాజన సభ చైర్మన్ కూచంపల్లి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 73 లక్షల 83 22 వేల రూపాయలు అవినీతి జరిగిందని పాలకవర్గ సభ్యులను కొంతమంది డైరెక్టర్లు జిల్లా అధికారులకు గతంలో ఫిర్యాదు చేశారు. 73 లక్ష 83 22 వేల రూపాయల సంబంధించిన వివరాలను వెల్లడించారు. దీంతో వాటికి సంబంధించిన ఖర్చుకు సంబంధించిన ఓచర్లను రైతుల పరిశీలించారు. పనులు, వాటికి ఖర్చు చేసిన వోచర్లు, రసీదులు సక్రమంగా ఉన్నట్టు, ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదని మహాజన సభ ముందు రైతులు సంఘం సభ్యులు తీర్మానం చేశారు. కొంతమంది రైతులు అవినీతి జరిగిందని జిల్లా అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేశారని డైరెక్టర్లను నిలదీశారు. 51 విచారణ దరఖాస్తు పెట్టడానికి కారణాలన్నీ చెప్పాలని రైతులు పట్టుపట్టారు సంఘం అభివృద్ధికి సహకరించాలి తప్ప అడుగడుగునా అడ్డంకులు వేస్తున్నారని అభివృద్ధికి ఎందుకు అడ్డుపడుతున్నారని సంఘం సభ్యులు రైతులు కొంతమంది డైరెక్టర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునావృతం కావద్దన్నారు. గత కొన్ని రోజులుగా అవినీతి అక్రమాలకు సింగిల్ విండో చైర్మన్ పాల్పడ్డాడని ఆరోపణలో వాస్తవం లేదని చైర్మన్ దేవేందర్ రెడ్డి సీఈఓ సందీప్ నిజాయితీ నిరూపించుకున్నారని రైతులు తెలిపారు. ఈ మహాజనసభలో సర్పంచులు లక్ష్మీనారాయణ, రాజశేఖర్ రెడ్డి, లతా రాందాస్, శంకరప్ప, సాయ గౌడ్, జిల్లా అధికారులు శ్రీనివాస్, రాధిక, డైరెక్టర్లు రైతులు మాజీ జెడ్పిటిసి సంజీవరెడ్డి పోశెట్టి ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పతియోద్దీన్ సీఈఓ సందీప్ పాలకవర్గం డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

24 గంటల కరెంట్ ఎక్కడ ఇస్తున్నారో తెలపాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

రైతులకు 24 గంటల కరెంట్ ఎక్కడ ఇస్తున్నారో చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని భిక్కనూరు గ్రామంలో సబ్‌స్టేషన్‌కి బుధవారం వెళ్లి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిన్న ఎమ్మెల్యే సురేందర్ పర్మళ్ల గ్రామంలో మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారని, ఇక్కడ చూస్తే 24 గంటలు కాదు కదా కనీసం 12 గంటలు కూడా సరైన విద్యుత్తు సరఫరా చేయడం లేదని, రేవంత్‌రెడ్డి మాట్లాడినప్పటి నుంచి సబ్‌స్టేషన్‌లో ఉండే లాక్ బుక్కులను కూడా మాయం చేసి కేవలం ఒక ఖాళీ బుక్‌లో మెయింటెన్ చేస్తున్నారని తెలిపారు. ఏ సబ్‌స్టేషన్‌కు రమ్మంటే అక్కడికి వస్తామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురే హాజరు



ఆరుగురు సభ్యులే హాజరుకావడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

- చర్చలు సాగక.. తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఎంపీపీ లింగాల స్వరూప అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండలంలోని నడుమితండా గ్రామ సర్పంచ్ వినోద్, తలమడ్ల సర్పంచ్ యాదవ రెడ్డి, అదేవిధంగా ఎంపీటీసీలు సాగర్ సుమలత బాలరాజు గౌడ్, పెంటి మాత్రమే హాజరు అయ్యారు. మిగిలిన సర్పంచులు, ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదు. దీనితో మండలంలోని వివిధ గ్రామాల ప్రజల సమస్యలను, వర్షాల దృశ్య ఎదురవుతున్న ఇబ్బందులు నీటి సమస్యలు, రోడ్డు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేవారు లేకపోయారు. గ్రామస్తుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాల్సిన గ్రామ మొదటి పౌరుడు, ఎంపీటీసీలు సమావేశాలకు హాజరు కాకపోవడంతో ప్రజల సమస్యలు తీర్చేది ఎవరా అని ఆలోచించవలసి వస్తుంది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొండా హనుమన్లు, వైస్ ఎంపీపీ దుబ్బాని సావిత్రి, ఎంపీడీవో బాలకిషన్, డిప్యూటీ తహసీల్దార్ సంతోషి వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలగానే కాటేవాడి తండా బీటీ రోడ్డు

నవతెలంగాణ-గాంధారి



మట్టిరోడ్డుపై జారిపడుతున్న వాహనదారులు

గాంధారి మండలంలోని నాగ్లూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన కాటే వాడి తండా కు బిటి రోడ్డు నిర్మించాలని గత 20 సంవత్సరలుగా తండా వాసులు మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు అధికారులు పలుమార్లు వినతిపత్రలు ఇచ్చినా పట్టించుకున్న నాథుడే లేడని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే తండాలోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని తండాలోకి వెళ్లాలంటే నడక నరకమే అని తండావాసులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి తండాకు రోడ్డు నిర్మాణం చేపట్టి కటేవాడి తండా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని కోరుతున్నారు.

కార్మిక గర్జన వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ ప్రగశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పట్టణంలోని దేశాయి బీడీ కంపెనీ ముందు బుధవారం కార్మిక గర్జన కార్యక్రమం పోస్టర్లు ఆవిష్కరించారు. వచ్చేనెల నాలుగో తారీఖు హైదరాబాదు ఇందిరాపార్క్‌వద్ద జరిగే కార్మిక గర్జన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ముత్తన్న, ఏరియా నాయకులు నజీర్ తూర్పాటి శీను, మనోజ్, లింబాద్రి, రవి, నర్సయ్య, గంగాధర్ పాల్గొన్నారు. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న వివిధ కేటగిరీల కార్మికులందరికీ జీవన భ---తి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక గర్జనలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు మరియు బీడీ రంగంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ- నవీపేట్

హైదరాబాద్‌లో ఆగస్టు రెండవ వారంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగారపు మురళీక--ష్ణ అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పలు డిమాండ్లతో మందకృష్ణ మాదిగ నిర్వహించే సభకు మాదిగలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మానికొల్ల గంగాధర్ ఆకారం రమేష్, జీవన్, గొంటు పద్మ, నర్సింలు, సత్యనారాయణ, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

మా దుస్థితి ప్రభుత్వానికి తెలపండి

- ప్రజాప్రతినిధులకు పంచాయతీ సిబ్బంది వినతి
- భిక్షాటన, రాస్తారోకో చేపట్టి నిరసన

నవతెలంగాణ-విలేకరులు

ఎడపల్లి: మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌వద్ద తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ జేఏసీ కమిటీ నాయకులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. 14 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి విన్నపాలు చేసిన పట్టించుకోక పోవడం బాధాకర విషయమని జేఏసీ కమిటీ కన్వీనర్ జంగమంగాధర్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నెలకు కనీస వేతనం 19వేలు అమలు చేయాలని ఆయన అన్నారు. జీపి పారిశుద్ధ్య కార్మికులతో పాటు బిల్ కలెక్టర్లకు, వాటర్ మెన్లకు ఎలక్ట్రిషన్ సిబ్బందికి పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేయడం వల్ల ఇరువైపులా వాహనాలు భారీగా స్తంభించి పోయాయి. ఎడపల్లి పోలీసులు చేరుకొని నాయకులకు శాంతింప చేశారు. దీంతో జీపీ కార్మికులు, సిబ్బంది రాస్తారోకో విరమించుకున్నారు. కార్యక్రమంలో జేఏసీ మండల కో కన్వీనర్లు పాండు, గంగరాజు, కుంట సంతోష్, బిల్ కలెక్టర్ యూనియన్ మండల అధ్యక్షులు రాజు, గరిగుంట్ల శ్రీనివాస్, పద్మ, సాయమ్మ అబ్బవ్వ, స్వామి, లింగం, సాయిలుపాల్గొన్నారు.



ఎడపల్లి : రాస్తారోకో చేస్తున్న కార్మికులు



బోధన్‌టౌన్: ఎమ్మెల్యే సతీమణికి వినతిపత్రం అందజేస్తూ..

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లయన్స్ క్లబ్ వద్ద బుధవారం గ్రామ పంచాయతీ కార్మికులు సిఐటియు జిల్లా అధ్యక్షులు జే. శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమాకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జే. శంకర్ గౌడ్ మాట్లాడుతూ... పంచాయతీ వర్కర్లు 14 రోజులుగా సమ్మె చేస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లాలని వాటిని పరిష్కరించాలని కోరారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పెన్షన్ సౌకర్యం లేక చివరికి మరణిస్తే అంత్యక్రియలకు డబ్బులు లేక పంచాయతీ వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పంచాయతీ వర్కర్లకు కనీస వేతనం 15వేల 600 రూ. బిల్ కలెక్టర్లు, కారోబార్లు, వాటర్ మ్యాన్లకు 19,600 ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గోవింద్, సాగర్,రేఖ, ఎన్ గంగాధర్, ఎస్.రాములు బి. చాంద్, దుర్పతి బాయ్, ప్రవీణ్. సక్కుబాయి, సాయవ్వ పాల్గొన్నారు.

ధర్పల్లి: తమ దుస్థితిని ప్రభుత్వానికి తెలపాలంటు బుధవారం పంచాయతీ కార్మికులు ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని తెలిపారు. ఈసందర్భంగా యూనియన్ సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని ఇలాంటి పరిస్థితితో బతికేదెలా అంటూ ప్రశ్నించారు. కార్యక్రమములో యూనియన్ నాయకులు రావూట్ల రమేష్, మోపాల్ సాయిరెడ్డి, కార్మిక బృందం పాల్గొన్నారు.

ఆర్మూర్: సఫాయికార్మికులే నిజమైన దేవుళ్లంటూ సలాం కొట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సఫాయి కార్మికులు 14 రోజులుగా సమ్మె కనిపించడం లేదా అని బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు వెంకటేష్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి బి సూర్య శివాజీ, సిపిఎం నాయకులు కుతాడీ ఎల్లయ్య అన్నారు. సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. 11వ పిఆర్సి, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం పంచాయతి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని వారు కోరారు. ఎమ్మెల్సీ కవిత పంచాయతీ కార్మికుల సమస్యల్ని కేసీఆర్‌తో చర్చించి అండగా నిలవాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కార్మికుల ఉపాధి కాపాడాలని, ప్రమాద బీమా 10 లక్షలు కట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు అంకాపూర్ ఈదుల గంగామణి, అశోక్ ఇస్సపల్లి గంగమణి, ఆలూరు చెంచు గంగు. మచ్చర్ల గంగాధర్,సాయన్న, గంగారం,ఐనార్ల పుష్ప, ఇస్సపల్లి గంగమణి, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్: జీపీ కార్మికులు మండల కేంద్రంలో బిక్షాటన చేశారు. చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న కార్మికులను పోలీసు బలగాలతో అక్రమ అరెస్టులు చేసి పోటీ, ఉపాధి కార్మికులతో సమ్మెను నీరుగార్చే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా అధికారులు, పంచాయతీ పాలకవర్గాలు స్పందించి తీర్మానాలు చేయించి సిబ్బంది న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఆంజనేయులు, మీన్ కుమార్, గంగామణి, పోశెట్టి, లక్ష్మణ్, కార్మికులు, కారోబార్లు పాల్గొన్నారు.



ధర్పల్లి:



నవీపేట్:



ఆర్మూర్:

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

- భీంగల్ డివిజన్ ఏడిఏ కాంపాటి మల్లయ్య

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/మోపాల్

నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకం, పోడు పట్టా పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని భీంగల్ డివిజన్ ఏడిఏ కాంపాటి మల్లయ్య అన్నారు. బుధవారం మండలంలోని అమీన్ నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు బీమా దరఖాస్తులను స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన ప్రతి రైతు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందుకు గాను రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాసుబుక్ జిరాక్స్ తీసుకొని రైతు స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ వానాకాలం పంటల నమోదులో బాగంగా ప్రతి ఏఈఓ రైతు పొలం దగ్గరకు వెళ్లి సర్వే నెంబర్ వారీగా పంటల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఏఈఓలకు సూచించారు. అనంతరం పలువురు రైతుల పొలాలను సందర్శించి ఆన్‌లైన్‌లో పంటల నమోదును పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం రాజు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి: బీమా దరఖాస్తున్న పరిశీలిస్తున్న ఏడీఏ

మోపాల్: కొత్తగా పట్టా పాస్ బుక్కు పొందిన రైతులందరూ, ఫుటివరకు రైతు బీమా చేయించుకొని రైతులు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు గలవారు చేయించుకోవాలని ఏఈఓ చక్రపాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు తెచ్చుకుని రైతువేదికలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

18ఏళ్లు నిండినవారందరికీ ఓటరుగా నమోదుచేయించాలి

- తహసీల్దార్ శ్రీలత

నవతెలంగాణ-మోపాల్

18 ఏళ్లు నిండినవారందరికీ ఓటరుగా నమోదు చేయించాలని తహసీల్దార్ శ్రీలత అన్నారు. మండల కేంద్రంలో గల రైతు వేదికలో బీఎల్‌ఓల సమావేశంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ.. గ్రామాల్లో బోగస్ ఓట్లను గుర్తించి తొలగించాలని, ఓటర్ లిస్టులోఅడ్రస్, తండ్రి పేరు తప్పుగా ఉన్నట్లయితే గుర్తించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో కాన్వెన్సీ మాస్టర్ ట్రేట్యనర్ లక్ష్మణ్, డిప్యూటీ తాసిల్దార్ మునీరుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీలత

నేడు రైతులతో సమావేశం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, యువ నాయకులు ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మడలంలోని రైతులతో కలిసి సమావేశం లో పాల్గొంటారనిమీసాల మధుకర్ రావు నిజామాబాద్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నిజామాబాద్ రూరల్ మండలంలోని గుండారం గ్రామంలోని రైతు వేదిక వద్ద సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. కాలుర్ గ్రామంలో సొసైటీ గోదాం భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారని తెలిపారు. ఎంపిపి, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, మండల,గ్రామ శాఖ అనుబంధ సంస్థల అధ్యక్షులు కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

19ఏండ్లలోపు వారందరికీ నులిపురుగుల మాత్రలు వేయాలి

- ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్ వాయిలో జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమంపై అంగన్వాడీ టీచర్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మండలాల ఆరోగ్య విస్తరణాధికారి వై. శంకర్ పాల్గొని మాట్లాడుతూ నులి పురుగుల నివారణకు కార్యక్రమం శుక్రవారం నుండి ప్రారంభిస్తున్నమని తెలిపారు. కడుపులో నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని, ఆకలి మందగించి పౌష్టికాహార లోపంతో బాధపడతారని వివరించారు. ఆరుబయట వట్టికాళ్ళతో ఆడుకొనుట, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయుట వలన నులిపురుగులు సంక్రామించే అవకాశం ఉందని తెలిపారు. 1-19 సంవత్సరంలో వయసు గల పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగు నివారణ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. 1-2 సంవత్సరాల వయసు గల పిల్లలందరూ సగం మాత్ర నలిపి వేయాలని, 2-19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ కచ్చితంగా ఒక మాత్ర అనగా ఇవ్వాలని సూచించారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాల, కళాశాలలో పిల్లలందరికీ భుజించిన తర్వాత మాత్రమే ఈ మాత్రను వేసే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ వచ్చినట్లయితే స్థానిక వైద్యాధికారికి గాని, స్థానిక ఆరోగ్య కార్యకర్తకు గాని సమాచారం ఇవ్వాలని శంకర్ కోరారు. కార్యక్రమంలో డిచిపల్లి, ఇందల్వాయి మండలాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



డిచ్‌పల్లి : మాట్లాడుతున్న ఆరోగ్య విస్తరణ అధికారి

జక్రాన్‌పల్లి: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుంచాల విమలరాజు అధ్యక్షతన ఎన్డిడిడి మిషన్ ఇంద్రధనస్సుపై మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రవీందర్ మాట్లాడుతూ...ఈనెల 20న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం 2023 నిర్వహించబడుతుందని అన్నారు. మిషన్ ఇంద్రధన్సులో మొదటి రౌండ్ 2023 ఆగస్టు 7 నుండి 12 వరకు ఉంటుందన్నారు. 2వ రౌండ్ 11 నుండి 16 సెప్టెంబర్ వరకు, మూడో రౌండ్ అక్టోబర్ 9 నుండి 14 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్ సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీ హబ్‌లో 21న జాబ్ మేళా

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 21న ఉద్యోగ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి అధికారి సిరిమల్ల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగమేళాకు వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్) కంపెనీవారు నిర్వహిస్తున్నారని నిజామాబాద్ జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు. (రిలేషన్‌షిట్ మేనేజర్) సర్వీసెస్ అడ్వైజర్స్, టెక్నీషియన్స్ (హవతీజఱషెవం చూంజఱంశీతీం/ ంవషష్ట్రఅఱషఱబఅం), ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్హత ఎంబీఏ/ఏదైనా డిగ్రీ /ఐటిఐ/డిప్లమా ఆ పైన వయోపరిమితి 18 సంల నుండి 30. సం'ల వరకు ఉండాలని తెలిపారు. నెలవారీగా జీతం 20వేల నుండి 30వేలు ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల నిరుద్యోగులు జిల్లా ఉపాధి కార్యాలయం నిజామాబాద్ జిల్లాలో పాల్గొనాలని తెలిపారు. వివరాలకు 6305743423, 9959456793, 9581768413 మొబైల్ ద్వారా సంప్రదించాలని పేర్కొన్నారు. ఈనెల 21న జిల్లా ఉపాధి కార్యాలయం శివాజీ నగర్, నిజామాబాద్‌లో బయోడేటా, ఆధార్ కార్డ్, సర్టిఫికెట్లను తీసుకొని రావాలని పేర్కొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ యాదిరెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా (రెవెన్యూ) పి.యాదిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా కొనసాగిన బి.చంద్రశేఖర్‌ను సంగారెడ్డి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగిన యాదిరెడ్డిని నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసింది.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అదనపు కలెక్టర్

సీపీని కలిసిన కొత్త ఎస్ఐలు



ఇన్‌చార్జి సీపీతో కొత్త ఎస్ఐలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాకు వివిధ జిల్లాల నుండి వచ్చిన కొత్త ఎస్.ఐలు పోలీస్ కార్యాలయంలో బుధవారం నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సి.హెచ్. ప్రవీణ్ కుమార్‌ను పుష్పగుచ్ఛాలు ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ సక్రమంగా విధులు నిర్వహించాలని ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ నూతన ఎస్సైలతోపాటు ఎ.సి.పి కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నేడు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం' సందర్భంగా ఒకటి నుంచి 19 ఏళ్ల లోపు వారందరికీ గురువారం రోజు అల్బేండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్వహకురాలు ఏఎన్ఎం పద్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్ వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో మాత్రలను అందిస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

బోధన్ మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభం

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లోగల లయన్స్ క్లబ్లో ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ నిర్వహించిన ఫ్రీ మెగా హెల్త్ క్యాంపును బోధన్ ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగారాం, బీఆర్ఎస్ పార్టీ బోధన్ పట్టణాధ్యక్షులు రవీందర్ యాదవ్, పార్టీ నాయకులు గంగాధర్ గౌడ్, లింగారెడ్డి, కౌన్సిలర్లు డేగవత్ ధూప్సింగ్ నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

శివసేన పార్టీ నాయకులను అరెస్టు చేయడం సమంజసం కాదు

నవతెలంగాణ-బోధన్

ఉమ్మడి పౌర సంస్కృతి బిల్లుకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ బుధవారం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై శివసేన పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత ప్రదర్శన చేస్తున్న శివసేన నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదని శివసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసులేటి గోపికిషన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర తెలుగు తల్లి ఫ్లైఓవర్ దగ్గర ఉన్న డా. బిఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఉమ్మడి పౌరస్మృతి (యూసిసీ) బిల్లు ఒకే దేశం ఒకే చట్టం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని శాంతియుతంగా ప్రదర్శన చేస్తుండగా శివసేన రాష్ట్ర అధ్యక్షులు శింకారు శివాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి గోపి, కిషన్, బోధన్ పట్టణ నాయకులు, సీనియర్ నాయకులు అరెస్టు చేశారని అన్నారు.

నిరాశ్రయులకు చేయూత

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధ న్ పట్టణంలోని ఆచన్ పల్లిలో షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు దగ్ధమై నిరాశులయి న కుటుంబా నికి బుధవారం లయన్స్ క్లబ్ శక్కర్ నగర్ పక్షాన బియ్యం, నిత్యావసర సరుకులు, డబ్బులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శక్కర్ నగర్ అధ్యక్షుడు ఏ విష్ణు వర్ధన్ రెడ్డి, లయన్స్ క్లబ్ శక్కర్ నగర్ ప్రధాన కార్యదర్శి సోలమన్ రాజు, లయన్స్ క్లబ్ శక్కర్ నగర్ కోశాధికారి ఆనంద్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ సురేందర్ గౌడ్, ఆశని ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు, నగదు అందజేస్తున్న లయన్స్ సభ్యులు

కారు బోల్తా.. ఒకరు మృతి

- మరొకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-బోధన్‌టౌన్

కారు అదుపుతప్పిన ప్రమాదంలో ఓ యువకుడు అక్కడి కక్కడే మృతిచెందాడు. పట్టణ ఎస్ఐ పీటర్ వివరాల ప్రకారం.. బోధన్ పట్టణానికి చెందిన గాయత్రి సారీ సెంటర్ యజమాని కుమారుడు సూరజ్ ప్రకాష్ డాలియ (22), చిన్నకుమారుడు, మరో వ్యక్తి ముగ్గురు కలిసి బుధవారం నిజామా బాద్ నుంచి బోధన్ వస్తున్నారు. పట్టణంలోని బొర్రవినాయక ఆలయంవద్ద కారు అదుపు తప్పి సూరజ్ ప్రకాష్ డాలియ అక్కడికి అక్కడే మృతిచెందాడు. మృతుని తమ్ముడు రాహుల్ పరిస్థితి విషమంగా ఉండడంతో స్వల్పగాయాలతో బయటపడ్డాడు. మరోవ్యక్తి స్వల్పగాయాలతో బయటపడ్డాడు.



బోల్తాపడిన కారు

ఎమ్మెల్సీ కవితను కలిసిన ఎమ్మెల్యే షకీల్

నవతెలంగాణ-బోధన్

ఉమ్మడి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైద రాబాద్‌లో బుధవారం బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆవేఎర్ మర్యాదపూర్వకంగా కలిసి పూష్పగుచ్ఛం అందిం చారు. నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆమెతో చర్చించారు. బోధన్ నియోజకవర్గంలోని మరిన్ని అభివ--ద్ధి పనులు చేపట్టడానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ కవితను కోరారు. ఎమ్మెల్యే విన్నపానికి కవిత సానుకూలంగా స్పందించి నిధుల కేటాయింపులు కోసం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ తెలిపారు.



బొకేను అందజేస్తున్న ఎమ్మెల్యే

ఒకరికి 10 నెలల జైలు శిక్ష

బంగారం దొంగతనం కేసులో తీర్పు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

బంగారు దొంగతనం కేసులో ఒక వ్యక్తికి 10 నెలల సాధారణ జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమానా విధించినట్టు ఎస్సై తిరుపతి తెలిపారు. 05.09.2022 మండలంలోని మునిపల్లి గ్రామంలో పట్ట పగలు గైని రాకేష్ ఇంటిలో చొరబడి బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, పైసలు దొంగతనం చేసి పారిపోయాడు. ఈకేసులో ఆనంద్ క్రిష్ణహరి కొడం సోలాపూర్, మహారాష్ట్రవాసి కాగా నిజామాబాద్‌లో నివసిస్తున్నారు. ఆయన్ను న్యాయస్థానంలో హాజరు పరుచగా విచారణ జరిపారు. నేరం రుజువు అయినందున ఆర్మూర్ కో ర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి దీప్తి 10 నెలల సాధారణ జైలు శిక్ష వెయ్యిరూపాయల జరిమానా విధించినారని ఎస్సై తెలిపారు.

ముప్కాల్‌లో 40 మి.మీటర్ల వర్షపాతం

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలో బుధవారం ఉదయం వరకు 40మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ సిబ్బంది ఏఎస్వో నరేష్ తెలిపారు. వర్షపాత నమోదుకు రెవిన్యూ, విద్యుత్ అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. రానున్న రెండు, మూడు రోజుల పాటు వాతావరణం సాధారణంగా ఉంటుందన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకిల్ అమీర్ సహాయంతో ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాఘవేందర్, రామచందర్, గఫార్, ఖయ్యూం, గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవాచారి లబ్ధిదారులు పాల్గొన్నారు.